# 43

# పరిశుద్ధ లేఖన శిఖరాలు

# (8:35-39)

ప్రపంచంలోని మహా గంభీరమైనవియు, ప్రఖ్యాతిగాంచినవియునైన పర్వతాలలో మెటర్‌హార్న్ ఒకటి, అది 14,692 అడుగులు (4,478 మీటర్లు) ఎత్తు గలిగి, స్విడ్జర్‌లాండ్, ఇటలీ మధ్య సరిహద్దులో ఆల్ఫుస్‌లో ఉంది. స్విస్‌వైపునుండి పర్వతం ఎక్కడం కష్టమైనా ఎక్కుటలో అనుభవశాలురైనవారు ఆ కార్యాన్ని సాధించారు. జన ఘనీభ గోడలతో కప్పబడినదైయున్నందున ఇటలీవైపునుండి ఎక్కడం బహు అపాయకరం. జూలై 14, 1865వరకు ఇటలీవైపునుండి శిఖరాగ్రాన్ని సాధించలేదు. గైడుతోపాటు ముగ్గురు పర్వతారోహణ బృందం ఎక్కడ అడుగు తప్పుగా పడినా చావు నిశ్చయమైయున్న ఆ అపాయకరమైన గోడలను ఎక్కడంలో తమ ప్రాణాలు కోల్పోయారు. Matterhorn ఆ చుట్టు ప్రక్కల ఉన్న శిఖరాలంత ఎత్తయినదేమీ కాదు. అయితే ఒక వింతైన శోభయు, ఘనతయు దానికుంది. సూర్యోదయమైనా లేక సూర్యాస్తమయమైనా ఆ పర్వతానికి రక్తవర్ణమైన ప్రకాశముంటుంది. ఆ పర్వతము యొక్క సౌందర్యము "వర్ణనాతీతమైనది" అని పిలువబడింది.

బైబిల్లోని అనేక భాగాల్లో Matterhorn వలె శోభాయమానంగా, ఘనంగా ఉంటాయి. ఉదాహరణకు, పాత నిబంధనలో, మనకు ద్వితీయోపదేశకాండము 33:27ఎ, యెషయా 40:31, మరియు మీకా 6:8. ఏదియెలాగున్నా, ఈ పాఠానికి, సాహిత్యంలోనే విశ్వాసాన్ని గంభీరంగా వ్యక్తపరచేదిగా పిలువబడిన రెండు వచనాలున్నాయి – రోమా 8:38, 39:

> మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను.

"పరిశుద్ధ లేఖన శిఖరాలను" అభినందించ సహాయపడడానికి, వచనం 35తో మన పాఠాన్ని ఆరంభించగోరతాను. అప్పుడు, అలంకారంగా మాట్లాడితే, "ఏటవాలుకు మనం వెళ్లదాం."

## ఎక్కుట (8:35-37)

**దైనిక సమస్యలు (35, 36 వచనాలు)**

అలంకారయుక్తమైన ప్రశ్నతో మన మూల వాక్యము ఆరంభమగుతుంది: "క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు?" (35ఎ వచనం). ఆ ప్రేమను అధ్యాయం 5 వర్ణిస్తుంది:

> ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను. నీతిమంతునికొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివానికొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను (6–8 వచనాలు).

అద్భుతమైన ఈ ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు? పౌలు ప్రశ్నకు గుప్తమైన జవాబు "ఎవడు లేదు – ఏదియు లేదు." John R. W. Stott "మన క్రైస్తవ నిరీక్షణ చలనంలేని దేవుని ప్రేమమీద స్థిరంగా నిలిచియుంది" అని రాశాడు.[1]

తన నాటి క్రైస్తవులు ఎదుర్కొంటున్న శ్రమలను పేర్కొనడంవలన పౌలు ప్రశ్నను విస్తరింపజేశాడు: "శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా?" (8:35బి). జాబితాలోని మొదటి రెండు మాటలు "యిబ్బందికి" సంబంధించిన సాధారణమైన పదాలు – ఆ రెండింటిలో ప్రతిదీ వ్యత్యాసంగా నొక్కి పలుకుతుంది. "శ్రమ" అనేది *thlipsis* నుండి తర్జుమా చేయబడింది, "ప్రాథమికంగా అది 'ఒత్తిడి, ఒత్తుట' " అని అర్థం.[2] కాళ్లతో త్రొక్కుట ద్వారా ద్రాక్షాపండ్లనుండి రసమును తీయుటకు వాడబడుతుంది. ఇబ్బందియొక్క ఒత్తిడిని నీవు అనుభవించావా? నీవు జీవితంచేత కొట్టబడ్డావా? అప్పుడు నీకు *thlipsis* అంటే అర్థం తెలుసు.

"బాధ" అనేది గ్రీకు సంయుక్త పదంనుండి తర్జుమా చేయబడింది – *stenochoria* యిరుకైన లేక నిర్బంధింపబడిన చోటును (*stenos* ["యిరుకు"] + *choria* ["చోటు"]).[3] వక్కల కత్తెరలో పెట్టి ఊపిరి ఆడకుండ వత్తబడినట్టు నీవు ఎప్పుడైనా ఫీలయ్యావా? అప్పుడు *stenochoria* అంటే ఏమో నీకు తెలుస్తుంది. *Thlipsis* మరియు *stenochoria* అనేవి కలిసినప్పుడు, "అవి వెలుపటి బాధ, లోపటి దుఃఖముగా సూచింప బడ్డాయి."[4] ఊహించగల ఏ విధమైన సమస్యనైనా, బాధనైనా ఆ రెండు పదాలు వివరిస్తాయి.

పౌలు నాటి క్రైస్తవులు ఎదుర్కొన్న ప్రత్యేక సమస్యలను వెంబడించి వచ్చినవాటిని సాధారణమైన పదాలు వచ్చాయి. "హింస" అని తర్జుమా చేయబడిన పదం (*diogmos*),[5] తరుముటగా, వేటాడు వానిచేత తరుమబడిన జంతువుగా సూచింపబడింది. "నీవు వేటాడబడినప్పుడు" అని LB పేరఫ్రేజ్ చేసింది. "సంఘము ఆక్రమించుకున్న భూ భాగంలో క్రైస్తవులను వెంటాడి హింసించిన నిర్దయులైన నియంతల క్రింద ఉన్నట్టు"

గుర్తించబడింది. "కరవు" (*limos*, ఆహారము లేమి) మరియు "వస్త్రహీనత" (*gumotes,* వస్త్రముల లేమి) అనేవి క్రీస్తును వెంటాడినందున కలిగిన ఆర్థిక ఫలితాలైయుండవచ్చు.

"ఉపద్రవము" (*kindumos*) "అపాయమునకు" సాధారణమైన పదమైయుండగా, "ఖడ్గము" (*machaira*) పలు రకాలైన సహోదరి భావనలు, అందులో హింసాత్మకమైన మరణం మరియు విధింపు చేర్చబడ్డాయి. హతసాక్షిగా మరణించిన అపొస్తలుడైన యాకోబు, "ఖడ్గముచేత చంపబడ్డాడు" (అపొస్తలుల కార్యములు 12:2). రోమా పత్రికలో అపాయముగా పేర్కొనబడిన జాబితాలో "ఖడ్గము" అనే పదం దాదాపుగా ప్రవచనమై ఉన్నట్టుంది. కొద్ది సంవత్సరాలలోనే, రోములో ఖడ్గము మాటి మాటికి మెరుస్తూ పట్టణమంతటిలోని రంగపు బయలులలోని యిసుకను క్రైస్తవుల రక్తము నానబెట్టింది.

మరోసారి జాబితాను చూడు. నేటి వార్తా పత్రికలలో పెద్ద అక్షరాలతో ప్రింటు చేయబడినట్టు ఊహించు: "శ్రమ! బాధ! హింస! కరవు! వస్త్రహీనత! ఉపద్రవము! ఖడ్గము!" "ఇవియన్నియు ప్రేమ యొక్క సున్నితమైన ముద్దులాట కానివి ఏవో అయ్యుంటాయి."[6] వాస్తవానికి, విషయం తెలియనివానికి ఆలాగున బాధింపబడినవాడు దేవునిచే విసర్జింపబడినవాడైనట్టును, దేవునిచే బాధింపబడినవాడైనట్టును కన్పిస్తాడు. అయితే వీటిలో ఏదియు దేవుని ప్రేమనుండి వారిని వేరుచేయలేదని క్రైస్తవులకు పౌలు అభయమిస్తున్నాడు.

పౌలు తన వ్యక్తిగత అనుభవంనుండి మాట్లాడుతున్నాడు. ప్రభువు నిమిత్తము తాను అనుభవించిన శ్రమల వర్ణన 2 కొరింథీయులకు 6:4, 5; 11:26, 27; 12:10లో చూడు. "ఖడ్గము" అనేది తప్ప – రోమా 8:35లో పేర్కొనబడిన ప్రతి యిక్కట్టును నీవు అందులో కనుగొంటావు. అప్పటికి యింకా పౌలు శిరస్సు తన దేహంనుండి తుంచి వేయబడలేదు. కాని ఆది క్రైస్తవుల మాట ప్రకారం, చివరికి – రోము నగరిలో ఆలాగు చేయబడింది.[7] అందునుబట్టి అపొస్తలుడు దేవునిచే విసర్జింపబడినవాడని గాని, దేవునిచే బాధింపబడినవాడని తీర్మానించాడా? లేదు. దానికి బదులుగా, "ఇకను జీవించువాడను నేను కాదు ... క్రీస్తే నాయందు జీవించుచున్నాడు ... యిప్పుడు జీవించు ఈ జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్నుతాను అర్పించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసమువలన జీవించుచున్నాను" అని అతడన్నాడు (గలతీయులకు 2:20).

మన మూల వాక్యంలోని ఈ పాయింటు వద్ద, పౌలు ఆగి శ్రమలు హింసలు సహజమని దేవుని కొరకు జీవించడంలో ఎదురు చూడబడేవే అని నొక్కి చెప్పాడు (రోమా 5:3; 8:17; అపొస్తలుల కార్యములు 14:22లను చూడు). కీర్తనల గ్రంథాన్ని కోట్ చేస్తూ యిలా అన్నాడు: "ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా – 'నిన్నుబట్టి దినమెల్ల మేము వధింపబడినవారము వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడినవారము' " (రోమా 8:36; కీర్తన 44:22 చూడు).

కీర్తన 44 బబులోను చెర కాలములో వ్రాయబడినట్టు అనేకులు తలంచుతారు (11, 14 వచనాలు చూడు). గతంలో ఆయన తన ప్రజలను తప్పించినట్టు (1–

8 వచనాలు) దేవుడు ఇశ్రాయేలీయులను తమ బాధలనుండి తప్పించుమని అది విన్నపమైయుంది (26 వచనం). ఆ కీర్తన యొక్క కేంద్రంలో ఈ దీనాలాపన ఉంది: "నిన్ను బట్టి దినమెల్ల మేము వధింపబడినవారము వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడినవారము" (22 వచనం). "నిన్నుబట్టి" అనే ప్రయోగంలో, వారు ప్రభువును వెంబడించువారైనందున శ్రమపడుచున్నారనే హేతువును అది సూచిస్తుంది.[8]

"దినమెల్ల వధింపబడినవారము" అనేదానికి సంబంధించి, హెబ్రీయులకు 11:37 మంచి వ్యాఖ్యానాన్ని యిస్తుంది: "రాళ్లతో కొట్టబడిరి, రంపములతో కోయబడిరి, శోధింపబడిరి, ఖడ్గముతో చంపబడిరి, గొఱ్ఱెచర్మములను మేకచర్మములను వేసికొని, దరిద్రులైయుండి శ్రమపడి హింసపొందుచు." వధకు సిద్ధమైన గొఱ్ఱెలనేది నిస్సహాయ భావాన్ని వ్యక్తపరచుతుంది. ప్రభువును వెంబడించేవారు అవమానకరమైన పరిస్థితులను ఎదుర్కొనునట్లు ఎదురు చూడబడిన విషయాన్ని తెలపడానికి కీర్తన 44నుండి లేఖన భాగాన్ని పౌలు ఉపయోగించాడు.

### దైవికమైన వాగ్దానం (37 వచనం)

బాధింపబడడమే మన బ్రదుకైతే, మనం నిరాశపడవలెనా? లేదు. వచనం 37లో 35వ వచనమందు పేర్కొనబడిన శ్రమలను సూచిస్తున్నాడు: "అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో [శ్రమ, బాధ, హింస, కరవు, వస్త్రహీనత, ఉపద్రవము, ఖడ్గము] అత్యధిక విజయము పొందుచున్నాము." "అత్యధిక విజయము పొందుచున్నాము" అనేది ఒకే పదమునుండి తర్జుమా చేయబడింది: *hupernikomen*. అరుదైన ఈ గ్రీకు పదం లేఖనాలలో ఈ ఒక్కసారే ఉపయోగింపబడింది. ఇది (*huper*[9]) "పైన" అనేది, "విజయము పొందుట" (*nikao*[10]) అనేదానితో కలిసిపోతుంది. "పైన" లేక "మీద" అనేదానికి లాటిన్ పదం *super*. "వీటన్నిటిలో మనము అత్యధిక విజేతలం" అని CJB అంది. నేను KJV ప్రయోగంతో పెంచబడ్డాను: "మనము విజేతలకంటెను అధికులం." C. E. Macartney ఈ ఉదాహరణనిచ్చాడు:

> నేను యుద్ధంలో ఫ్రెంచ్ సైన్యం మీద తన గొప్ప విజయాన్ని నౌకా సైన్య విభాగానికి ప్రభువు రిపోర్టు చేసినప్పుడు, ఏమి జరిగిందో వివరించడానికి "జయము" అనే మాట చాలనంత పెద్దది కాదు.
>
> జీవితంలోని సమస్తమైన కీడులు, దుర్దశలు, శోధనలు, శోకములన్నింటిలో యేసుక్రీస్తు ద్వారా పొందిన విజయాన్ని గూర్చి పౌలు పలికినప్పుడు మాటలన్నిటిలో మిక్కిలి గొప్పదైన "విజయమనే" పదం దాన్ని వర్ణించడానికి చాలదు. గనుకనే "మనలను ప్రేమించిన వానిద్వారా మనము విజేతలకంటె అధికులం."[11]

క్రైస్తవులు అనేక మార్గాల్లో "విజేతలకంటె అధికులే." మనం "విజేతలకంటె అధికులం" ఎందుకంటే ఈ జీవిత సమస్యలలో మనం చావక మిగిలియుండడం మాత్రమే కాదు; వాటిమీద మనం జయం పొందుతాము. మనం "విజేతలకంటే అధికులం" ఎందుకంటే జీవిత సవాలులను కేవలం ఎదిరించుటయే కాదు, కాని – దేవుని సహాయముతో –

మనం శ్రేష్ఠమైనవారమగుటకు వాటిని మనం ఉపయోగించుకుంటాం. అన్నిటికి పైన, గొప్ప అడ్డంకులకు వ్యతిరేకంగా పోరాడుటయందు దేవుని కృప జయించుటకు మనకు సహాయపడుతుంది గనుక మనము "విజేతలకంటె అధికులమైయున్నాం." మనం ఊహించగల దానికంటె ఎంతో ఎక్కువైన బహుమానం పొందడానికి అంతమందు మనమాయన సముఖంలో ప్రవేశపెట్టబడతాం.

వచనం 37లోని అద్భుతమైన వాగ్దానాన్ని ఆలోచిస్తుండగా, "మనలను ప్రేమించిన వాని ద్వారా"[12] అనే మాటలను అలక్ష్యం చేయవద్దు. పౌలు తమ మీద ఆనుకొనడాన్ని ప్రబోధించడం లేదు, కాని క్రీస్తుమీద ఆనుకోమంటున్నాడు. "నాకు వేరుగానుండి మీరేమియు చేయలేరు" అని ప్రభువు అన్నారు (యోహాను 15:5). "నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీయులకు 4:13) అని పౌలు అన్నాడు. "దేవుడు మనకు ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా జయము అనుగ్రహించుచున్నాడు" (1 కొరింథీయులకు 15:57). విజయం కొరకు యేసు చుట్టు లోకం తిరుగుతుంది, కాని విజయము క్రీస్తు ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని పౌలు అంటున్నాడు.

## శిఖరము (8:38, 39)

**పౌలు యొక్క ప్రోద్బలం (38, 39ఎ వచనాలు)**

ఇది పౌలు శిఖరమునకెక్కుటయైయుంది. శిఖరాగ్రమునుండి తిలకించడానికి మనం సిద్ధపడాలి. రోమా 8:38 యిలా ఆరంభిస్తుంది, "రూఢిగా నమ్ముచున్నాను." *Peitho* ("నమ్మికయుంచు") అనేది కర్మర్థక రూపాన్ని ఉపయోగించి నిస్సందేహంగా నమ్మిక యుంచాడు. KJVలో "I am persuaded" అని ఉంది, NIrVలోనైతే, "నేను సంపూర్ణ నిశ్చయత కలిగియున్నాను" అని ఉంది.

ఏ విషయంలో పౌలు సంపూర్ణ నిశ్చయత కలిగియున్నాడు? వచనం 35లో, "క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు?" (35ఎ వచనం). ఇప్పుడు, అతడు తన సొంత ప్రశ్నకు జవాబు యిస్తున్నాడు:

> మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను (38, 39 వచనాలు).

పౌలు జాబితాలో "వేరుచేయగల" పది (ఐటమ్స్) విషయాలున్నాయి. వీటిని మనము హిమము, మంచుగడ్డ, బలవంతపెట్టు తుఫానులు, అపాయకరమైన హిమమయ గోడలు, ఆత్మ సంబంధమైన మన శిఖరాల గోడలుగా మనం తలంచవచ్చు. మనం అత్యధికంగా "వీటన్నిటి మీద జయము పొందవచ్చు" (37 వచనం). దేవుని ప్రేమనుండి వీటిలో ఏదియు మనలను ఎడబాపనేరదు.

వచనాలు 38, 39లోని పౌలు జాబితాను ఒక క్షణం పరీక్షించ సమయం తీసికో. మూడు జతలుగా అది పేర్కొంటుంది – మరణము మరియు జీవము, దూతలు మరియు ప్రధానులు, ఉన్నవియైనా మరియు రాబోవునవియైనా – వాటి తరువాత అధికారులైనా అనేది ఒంటరిగా చెప్పబడినట్టుంది.[13] తరువాత, ఎత్తయినను మరియు లోతైనను అనే మరొక జట్టు, అటు మీదట ఒకే సంగతి – "సృష్టింపబడిన మరి ఏదైనను" అనేది వెంట వస్తుంది. జీవిత మార్గములో ఎదురయ్యే ప్రతి వివరాన్ని యివ్వడం అపొస్తలుని ఉద్దేశం కాదు. కాని మాదిరియైనవి యివ్వడమే. దేవుని ప్రేమనుండి ఏదియు, పూర్ణంగా ఏదియు ఎడబాపదని పదజాలాన్ని పేర్చాడు.

పేర్కొన్నదానిలో ప్రతి ఒక్కటిని మితిమించి విడదీయడం మానవలసియుంటుంది. J. W. McGarvey యిలా రాశాడు: పౌలు సమర్పించిన "అద్భుతమైన విషయాల జాబితా ఎంతటి విశాలమైనది ఘనమైనదంటే, [తగ్గింపకుండ] పోగొట్టకుండ వాటిని నిర్వచించ వల్లపడదు."[14] అయినప్పటికి, ప్రతి విషయాన్ని పౌలు ఎందుకు చేర్చియుంటాడో ఆలోచించడంలో విలువ ఉండవచ్చు. దేవుని యొద్దనుండి వీటిలో ప్రతి ఒక్కటి ఏ విధంగా వేరుచేయ వీలు కలుగుతుంది?

(1) మరణము మరియు (2) జీవము. "మరణము" (*thanatos*) మొదటిగా పేర్కొనబడింది ఎందుకంటే కొందరి దృష్టిలో, మనం ఎదుర్కొనే మహా దిట్టమైన శత్రువైయుంది. అవిశ్వాసికి మరణమే అంతమనే భావన ఉంది. విశ్వాసంలేని ఒకడు యిలా వ్రాస్తున్నాడు: "ప్రియమైన జాన్ యికను లేడు." ఏదియెలాగున్నా, మరణము క్రైస్తవుని దేవునినుండి ఎడబాటు చేయదు. "మరణపు దుమ్ములో దేవుడు మనలను పోగొట్టుకోడని" ఎవరో ఒక వ్యక్తి అన్నాడు. నమ్మకమైన దేవుని బిడ్డకు, మరణము గోడ కాదు, ద్వారం – దేవుని సముఖానికి ద్వారమైయుంది. పౌలు యిలా రాశాడు, "నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే చావైతే లాభము" (ఫిలిప్పీయులకు 1:21). "విజయమందు మరణము మ్రింగివేయబడెను" (1 కొరింథీయులకు 15:54) అని క్రైస్తవులకు అతడు అభయమిచ్చాడు.

"జీవము" (*zoe*) తరువాత పేర్కొనబడింది. మరణముకంటెను జీవాన్ని ఎదుర్కొనడమే కొన్నిసార్లు జనులకు కష్టంగా ఉంటుంది. బ్రదుకును గూర్చి మనుష్య ద్వేషి అది పొరపాటని, రోగమని, మోసమని, ఏ ప్రాముఖ్యత లేకుండగనే ఒక (యిడియట్) వెర్రివాడు చెప్పిన కట్టుకథయని, పుట్టినందుకే చెరసాల శిక్ష వేయబడాలని అన్నాడు. వ్యక్తిగతంగా జీవితం నీకు ఏది తెచ్చినా, దేవుడు ప్రేమతో కనుపరచు అక్కరనుండి వేరు చేయదు. "ఆయన [దేవుడు] మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయుడి" (1 పేతురు 5:7) అని పేతురు వ్రాశాడు. ఓ క్షణం క్రిందట ఫిలిప్పీయులకు 4:13నుండి మనం కోట్ చేశాం. ఆ వచనాన్ని మరోసారి దాని సందర్భంలో ఆలోచన చేద్దాం:

> ... నేనేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొనియున్నాను. దీనస్థితిలో ఉండనెరుగుదును, సంపన్న స్థితిలో ఉండనెరుగుదును; ప్రతివిషయములోను అన్ని

> కార్యములలోను కడుపు నిండియుండుటకును ఆకలిగొనియుండుటకును, సమృద్ధి కలిగియుండుటకును లేమిలో ఉండుటకును నేర్చుకొనియున్నాను. నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయగలను (ఫిలిప్పీయులకు 4:11బి–13).

(3) దేవదూతలు మరియు (4) ప్రధానులు. "దేవదూతలు" అనే మాటకు (*angelos* అనేదానికి బహువచనం) అంటే, "వర్తమానికులని" అర్థం – ఇది శరీరంలో ఉన్న వర్తమానికులు (జనులు)[15] కావచ్చు లేదా ఆత్మ సంబంధమైన వర్తమానికులు (దేవదూతలు) కావచ్చు. ప్రధానులతో పౌలు దీన్ని జత చేసినందున, ఆత్మ సంబంధులైన వర్తమానికులే పౌలు మనస్సులో ఉన్నట్టు సూచించవచ్చు. ఈ జాబితాలో పౌలు ఎందుకు "దేవదూతలను" చేర్చాడో మనకు తెలియదు, కాని క్రొత్త నిబంధన (రచనా) కాలంలో కొందరు దేవదూతలను ఆరాధిస్తున్నారు (కొలొస్సయులకు 2:18). పైగా, బైబిలు మంచి దూతలు, చెడ్డ దూతలను గూర్చి కూడ బోధిస్తుంది (ప్రకటన 12:7 చూడు). "మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్తను ... పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక" అని పౌలు హెచ్చరించాడు (గలతీయులకు 1:8). "దేవదూతలు ఎంత శక్తివంతులైనా, ఏ దూతయేగాని లేక దూతల గుంపే గాని – మంచివైనా లేక చెడ్డవైనా – దేవుని ప్రేమనుండి నిన్ను వేరు చేయడానికి శక్తి లేనివైయుంటాయి."

"ప్రధానులు" *arche* అనేదాని బహు వచన రూపంనుండి తర్జుమా చేయబడింది. అంటే అక్షరార్థంగా "ఆరంభము" "అధికారములో మొదటివారనే" అర్థం కావచ్చు. మానవ ఏలికలకు ఈ పదం వాడబడింది (లూకా 12:11), కాని ఆత్మ సంబంధంగా మనలను నాశనం చేయ ప్రయత్నిస్తున్న దయ్యపు శక్తులను సూచించడానికి పౌలు సాధారణంగా దీన్ని వాడాడు (ఎఫెసీయులకు 6:12 చూడు). NIVలో "demons" అని ఉండగా, NEBలో "superhuman powers" అని ఉంది. ఈ దుష్టశక్తులు ఎంతటి బలీయమైనవైనా, క్రీస్తు వాటిపై సిలువలో విజయం పొందారు (కొలొస్సయులకు 2:14బి, 15; 1 పేతురు 3:22); వాటి గతి యింతకు ముందే తీర్మానించబడింది (1 కొరింథీయులకు 15:24 చూడు).

ఒక ప్రతిపాదనలో "దూతలైనను," "ప్రధానులైనను" అని జత చేయడంలో, "దేవుని ప్రేమనుండి నిన్ను వేరు చేయడానికి ఆత్మ సంబంధమైన ఏ అధికారానికి శక్తి లేదు" అని చెప్పడం పౌలు యొక్క విధానమైయుండవచ్చు. "C. S. Lewis తెలివిగా పలికినట్టు, సాతానును వాని ప్రియులను అలక్ష్యం చేయడానికైనా లేదా బహు ఎక్కువైన ఘనతయైనా యివ్వ మొగ్గు చూపుతాం."[16]

(5) ఉన్నవియైనను మరియు (6) రాబోవునవియైనను. కొందరు నేటి సమస్యలచేత ముంచి వేయబడుతున్నారు. కొందరైతే రేపేమి సంభవించుతుందోనని వెరుస్తున్నారు. "ప్రస్తుతము దాని శోధనలతోను, శ్రమలతో గాని, లేదా భవిష్యత్తు దాని అనిశ్చయతతో గాని విశ్వాసులకు వ్యతిరేకంగా కాలం శక్తి లేదని" Everett Harrison వ్యాఖ్యానించాడు.[17] దేవుడు యిలా సెలవిచ్చాడు, "భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను. దిగులు పడకుము నేను నిన్ను బలపరతును నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా

దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును" (యెషయా 41:10). మన చేయి దేవుని చేతిలో ఉన్నంత కాలం, "స్థిరులును" కదలనివారమున్నై యుండగలం (1 కొరింథీయులకు 15:58). అది ఏమి సంభవించినా సరే, "మేలు కలుగుటకై" దేవుడు సమస్తమును సమకూర్చి జరిగిస్తాడని మనకు తెలుసు (రోమా 8:28). అందునుబట్టి, "నేడు ఏమి సంభవించినా సరే, రేపేమి సంభవించబోయినా" (Phillips) మనలను ప్రేమించు దేవునినుండి మనలను వేరుచేయనేరవు.

(7) అధికారులు. "అధికారులనేది" *dunamis* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. ఆత్మ సంబంధమైన శక్తులను[18] సూచించడానికి సాధారణంగా పౌలు బహువచనాన్ని ఉపయోగించాడు. ముందుగా ప్రస్తావించినట్టే, ఈ పదము "దేవదూతలకును," "ప్రధానులకును" సంబంధించి వాడబడింది (KJV జాబితా చూడు). ఏదియెలాగున్నా, ముందటి రెండు పదాలు క్రైస్తవులకు విరోధంగా పోరాడుతున్న ఆత్మ సంబంధమైన శక్తులన్నింటికి చాలినవై ఉండగా, ఆ దయ్యపు శక్తుల చేతుల్లో కీలు బొమ్మలుగా ఉండేవారిని యిక్కడ సూచించాలని పౌలు మనస్సులో ఉండియుండవచ్చు. నా మనస్సుకు తట్టే ఒక్క ఉదాహరణ ఏమంటే "మీరు యేసు నామమునుబట్టి యెంత మాత్రమును మాట లాడ కూడదని" యూదా మత నాయకులు అపొస్తలులకు ఆజ్ఞాపించిన సంఘటన (అపొస్తలుల కార్యములు 4:18), మరొక ఉదాహరణ ఏమంటే రోమా సామ్రాజ్యం చివరికి క్రైస్తవ్యాన్ని అణిచి వేయడానికి మొండిగా పూనుకొన్నది. ఈలాటి హింసగుండా వెళ్లడం పాఠకులలో కొందరికి ఎరుకే అయ్యుండవచ్చు. నిన్ను చెరసాలలో వేయడానికి మానవ ప్రభుత్వాలకు అధికారం ఉండవచ్చు, కాని దేవుని ప్రేమనుండి నిన్ను వేరు చేయుటకు వారికి శక్తి లేదు.

(8) ఎత్తయినను మరియు (9) లోతైనను. "ఎత్తు," "లోతు" అనేవి పౌలు జాబితాలో బహు అప్రసిద్ధమైనవి. "గుర్తించడానికి ఈ జోడి మిక్కిలి కష్టమైనవని పిలువబడ్డాయి."[19] నేను ఈ మాటలు చదువుచుండగా, కీర్తన 139ని ఆలోచిస్తున్నా. మనం ఎంత ఎత్తుకుపోయినా, లేక ఎంత క్రిందికి దిగినా, దేవుని ప్రసన్నతనుండి తప్పించుకోలేమని ఆ కీర్తన ప్రకటించింది:

> నీ ఆత్మయొద్దనుండి నేనెక్కడికి పోవుదును?
> నీ సన్నిధినుండి నేనెక్కడికి పారిపోవుదును?
> నేను ఆకాశమునకెక్కినను నీవు అక్కడను ఉన్నావు;
> నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడను ఉన్నావు.
> నేను వేకువ రెక్కలు కట్టుకొని,
> సముద్ర దిగంతములలో నివసించినను,
> అక్కడను నీ చేయి నన్ను నడిపించును,
> నీ కుడిచేయి నన్ను పట్టుకొనును
> (కీర్తన 139:7-10).

"ఎత్తు," "లోతు" అనేవి అలంకార భావముతో కొందరు రచయితలు ఉపయోగింప గోరతారు. వారు "ఐశ్వర్యపు ఎత్తు" మరియు "దుర్దశ అనే లోతు"[20] లేదా ఆనందపు ఎత్తు మరియు దుఃఖపు లోతు లేదా విజయమనే ఎత్తు, ఓటమి అనే లోతు. "ఎత్తులు చేరు

కోడాన్ని" గూర్చి నేను ఆలోచిస్తుండగా James A. Garfield ప్రభువు సంఘ సభ్యుడు, సువార్తికుడుగాను పెద్దగాను పని చేసి ఆ మీదట అమెరికా ప్రసిడెంటు అయ్యాడు. ప్రసంగానికి తగిన ఒక లేఖన భాగాన్ని చెప్పుమని ఒక యువక సువార్తికుడు Garfieldను అడిగాడు. Garfield కీర్తన 17:15 కోట్ చేశాడు: "... నేను మేల్కొనునప్పుడు నీ స్వరూప దర్శనముతో నా ఆశను తీర్చుకొందును" (KJV). కొద్ది కాలంలోనే, Garfieldను హంతకుని తూటాలు ఈ జీవితంనుండి వేరు చేశాయి – కాని దేవుని ప్రేమనుండి మాత్రం కాదు. లోతులకు వెళ్లడాన్ని గూర్చి నేను తలంచునప్పుడు, తిరిగి నేను కీర్తన రచయితనుండి అర్థ సహితమైన మాటలను జ్ఞాపకం చేసికొంటాను: "యెహోవా అగాధ స్థలములలోనుండి నేను నీకు మొఱ్ఱపెట్టుచున్నాను" (కీర్తన 130:1).

"ఎత్తు," "లోతు" అనేవాటికి గ్రీకు పదాలు, మొదటి శతాబ్దము యొక్క దేవతలు కాని జోతిష్య, తత్వశాస్త్రాలలో ఉపయోగించబడ్డాయని కొందరు రచయితలు గుర్తిస్తారు. "ఎత్తు" ఆకాశంలో ఎత్తయిన స్థానాన్ని, "లోతు" అంటే దాని క్రింది స్థానాన్ని సూచిస్తుంది. నక్షత్రాలు వారి జీవిత గమనాన్ని ప్రభావితం చేస్తాయని విగ్రహ సంబంధమైన విశ్వాసులు నమ్ముతారు. ఈలాటి భ్రమతో కూడిన భావాలు "ఎత్తు," "లోతు" మాటల్లో చేర్చబడి ఉండవచ్చు. ఈలాటి దిగజారిన మూఢ నమ్మకాలచే మానవాళి నిరంకుశంగా బాధింపబడ కూడదని దైవ ప్రేరేపితుడైన పౌలు మాటలు తేటపర్చుతున్నాయి. దేవుని ప్రేమనుండి ఏదియు మనలను ఎడబాపనేరదు.

(10) సృష్టింపబడిన మరి ఏదైనను. ఈ జాబితాలోని చివరి మాటలు "మొదలైనవి" "అనే లాటివి" (గలతీయులకు 5:21; KJV) మరియు దానిలో అన్నియు చేర్చబడతాయి. పౌలు ఆగి ఆలోచించి, "నేను దేనినైనా విడిచిపెట్టానా? మంచిదే, దానిని ఈ వాక్యంతో దాచగలను: 'సృష్టించబడిన దేనినైనా.' " "లోకమంతటిలో ఉన్న మరేదైనా" అని NCV అంది.

మిక్కిలి లోతైన నీ అక్కర ఏదైనా లేక మిక్కిలి గొప్పదైన నీ భయమేదైనా ఆలోచించు.[21] మహా భయంకరమైన విపత్తు ఏదైయుండినా, అదే గాని లేక "సృజింపబడినది ఏదైనా గాని మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరదని రూఢిగా నమ్ముచున్నాను."

H. C. G. Moule అనే పండితుడు రోమా కొలిసియంను రాత్రి పూట సందర్శించాడట. "నీకు ఏదైనా జ్ఞాపక చిహ్నం కావాలా?" అని ఒక వ్యక్తి అడిగాడు. "కొలిసియంలోనుండి దుమ్ము పోగుచేసికో, యిదంతా హతసాక్షులదే." Mouleను, అతని స్నేహితులును రోమా 8లోని ముగింపు పేరాను చంద్రుని వెలుగులో చదివారట. "జీవము మరణములపై, మృగములపై, నరులు మరియు దయ్యాలపై తన పరిశుద్ధుల యందు జయించిన దేవునికి వారప్పుడు కృతజ్ఞతాస్తుతులు చెల్లించారు."[22]

**పౌలు యొక్క కాపుదల (39బి వచనం)**

ఆత్మ సంబంధమైన శిఖరమునుండి మన దృష్టి (తిలకింపు) ఆశ్చర్యాన్ని, భక్తి భావనను ప్రేరేపించదా? ఇక్కడ ఒక్క నిమిషం ఆగు; వచనం 39ని అంత త్వరగా

వదలిపెట్టకు. "మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమ" అంటూ పౌలు ఈ వచనాన్ని ముగించబోతాడు (39బి వచనం; నొక్కి చెప్పింది నాది). రోమా 8లోని పౌలు వాగ్దానములు అన్నియు "క్రీస్తుయేసునందున్నవారికి మాత్రమే" (8:1; 6:3, 4 చూడు), ఆత్మాను సారముగా జీవించేవారికి (8:12, 13 చూడు).

వచనాలు 35నుండి 39వరకు గల ఆలోచనలలో ఉల్లసించుతూ ఆ ఎత్తయిన అనుభవాలలో విడిచిపెట్టడం అద్భుతంగా ఉంటుంది. విషాదకరంగా, ఈ వచనాలను తీసికొని దేవుని బిడ్డ తప్పిపోవడం అని కొందరు ఉపదేశించడానికి ఉపయోగిస్తారు. ఈ విధంగా కొన్ని మాటలు చేర్చబడడం అవసరం. 38, 39 వచనాలలో పౌలు పేర్కొనిన రెండు పదాలను నా సహోదరుడు Coy గుర్తించాడు: పాపము, అహము.[23] పాపము దేవునినుండి మనుష్యులను ఎడబాపుతుందని బైబిలు బోధిస్తుంది (యెషయా 59:1, 2). మరియు క్రైస్తవులు పాపపు జీవిత విధానాన్ని కోరుకునే అవకాశముంది (యాకోబు 5:19, 20 చూడు). McGarvey ఈ యోగ్యతను కలిపాడు: "(శిష్యుని యొక్క సొంత చిత్తం తప్ప మరేదియూ) దేవుని ప్రేమనుండి వేరుచేయనేరదు."[24] దేవుని ప్రేమనుండి శిష్యునికి తన్నుతాను వేరు చేసికొనడం అసాధ్యమైయున్నట్టయితే, "దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొనియుండుడి" అని యూదా వ్రాసియుండేవాడే కాదు (యూదా 21ఎ; నొక్కి చెప్పింది నాది).

ఏదియెలాగున్నా, వ్యతిరేకమైన స్థితిమీద నివసించకుండ చూచుకొందాం. దేవుని నమ్మకమైన పిల్లలను సాటిలేని ఆయన ప్రేమనుండి ఏదియు ఎడబాపదని ఆనందించుదాం.

## ముగింపు

రోమా 8:38, 39, "పరిశుద్ధ లేఖన శిఖరాలు": రోమా పత్రిక మొదటి భాగాన్ని యింతకంటె శ్రేష్ఠంగా ముగించడాన్ని నేను తలంచలేను! అయినా ఒక హెచ్చరిక అవసరమైయుంటుంది. భాషా రమ్యతను ఈ లేఖన భాగంలో మెచ్చుకొని, అనుదిన జీవితంలో దాని సందేశాన్ని వర్తింపజేసికొని, ఏది సంభవించినా దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని అంగీకరించవలసియుంది! ఈ లేఖన భాగం మీద నా నోట్సులో నేను ఈ ఆలోచనను చేర్చాను. "ఇది నేర్చుకోవలసిన స్థలము గృహము. తలిదండ్రులు ఈ సత్యాన్ని వారి పిల్లల మనస్సులో నాటాలి: 'మన మార్గంలో ఏ బాధ సంభవించినా, దేవుడు మనతో ఉన్నాడు!' " Harold Hazelip యిలా రాశాడు, "ఏ ఒక్కరైనా లేఖనంలో చిన్న రెండు మూడు లేఖన భాగాలు కంఠతపెట్టాలనుకుంటే, ఈ వచనాలు అందులో [రోమా 8:35–39] చేర్చబడవలసియుంటుంది."[25] ఈ సలహాను చేర్చుతాను: కేవలం కంఠత చేయకండి, మీ జీవితపు వైఖరిగా మార్చుకొని జీవించు.

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

క్రీస్తు "ద్వారా," "క్రీస్తునందు" దేవుని వాగ్దానాలను ఈ పాఠం రెండుమార్లు నొక్కి చెప్పింది. ఈ పాఠాన్ని నీవు ప్రసంగించేటప్పుడు క్రీస్తులో భాగమైయుండడమెలాగో తప్పక చెప్పు (రోమా 6:3, 4; గలతీయులకు 3:26, 27).

మెటర్‌హార్‌ను గూర్చి నీ శ్రోతలు ఎరుగనివారైతే, వారు ఎరిగిన ఒక గొప్ప పర్వత శిఖరాన్ని దానికి బదులు నీవు పెట్టవచ్చు.

చాల కాలం క్రింద ఈ పాఠానికి ప్రారంభపు నోట్సు సంపూర్తిగా లేదు. భావన మరియు కొంత విషయాలు నేను మరచిపోయిన ఏదో యొక మూలంనుండి వచ్చింది. దానిని నీవు గుర్తించగలిగితే, నాకు తెలుపు.

సూచనలు

[1]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 246. [2]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 17. [3]Ibid., 27. [4]William Hendriksen, "Exposition of Paul's Epistle to the Romans," *New Testament Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1982), 290. [5]Vine, 468. [6]Larry Deason, "The Righteousness of God"*: An In-depth Study of Romans,* rev. (Clifton Park, N.Y.: Life Communications, 1989), 240. [7]ఆది సంఘంలో దైవ ప్రేరేపితము కాని బలీయమైన పారంపర్యం ప్రకారమయ్యింది. [8]బబులోను చెరకు ఇశ్రాయేలీయులు కొనిపోబడడానికి దేవుడు అనుమతించినది, మారుమనస్సు లేని విధంగా పాపంలో వారు నిలిచియుండడం ప్రాథమిక కారణమైయుంది. ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, వారు దేవుని ప్రత్యేకమైన జనులు అనేదానితో చెర ముడివేయబడింది. [9]"Hyper" అనే పదం శ్రోతలకు పరిచయం ఉన్నయెడల, దానిని ఉదాహరణగా ఉపయోగించు. [10]Nike అనేది లోక ప్రఖ్యాతిగాంచిన క్రీడాకారుల షూ అయ్యింది. "విజయము" అని అర్థం.

[11]C. E. Macartney, quoted in Paul Lee Tan, *Encyclopedia of 7,700 Illustrations* (Rockville, Md.: Assurance Publishers, 1979), 520. [12]పౌలు యిక్కడ భూతకాలం ఎందుకు ఉపయోగించాడో నిశ్చయంగా మనకు తెలియదు. క్రీస్తు కల్వరిలో చూపిన ప్రేమను వ్యక్తపరచింది ప్రాథమికంగా మనస్సులో ఉండియుండవచ్చు. ప్రభువు ప్రేమ స్థిరమైనది మార్చబడనిదని కేవలం అతడు నొక్కి చెప్పగోరియుండవచ్చు. [13]"అధికారులు," "దూతలు," "ప్రధానులను" ఏకంగా కలుపుతుంది. పౌలు చెప్పిన పాయింటులో పెద్ద ప్రభావము ఏమీ లేదు. [14]J. W. McGarvey and Philip Y. Pendleton, *Thessalonians, Corinthians, Galatians and Romans* (Cincinnati: Standard Publishing, n.d.), 371. [15]అబద్ధ ఉపదేశకులవంటి మానవ వర్తమానికులను పౌలు సూచిస్తున్నాడని కొందరు రచయితలు తలంచుతారు (మత్తయి 24:11, 12లో ప్రస్తావించబడినట్టు). క్రీస్తు కొరకు జీవించడం మనలను నిరాశపరచే తప్పుడు "వర్తమానికులని" యితరులు గుర్తించారు. [16]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 287. [17]Quoted in Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 341. [18]1 కొరింథీయులకు 15:24; ఎఫెసీయులకు 1:21; 1 పేతురు 3:22 చూడు. అసలు మూల వాక్యంలో ఈ వచనాలు *dunamis*కు బహువచనం ఉపయోగింపబడింది. [19]Moo, 284. [20]John Locke; quoted in James Burton Coffman, *Commentary on Romans* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1973), 324.

[21]యుద్ధములు, భయంకరవాదులు, న్యూక్లియర్ బాంబులు, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు,

విస్తరించుతున్న విడాకులు, దిగజారిన నైతిక విలువలు, లేక సంఘ సమస్యలు సాధారణమైన భయాలా? [22]Handley C. G. Moule, *The Epistle of St. Paul to the Romans,* 10th ed., The Expositor's Bible (London: Hodder and Stoughton, 1894), 242-43. [23]Coy Roper, "The Transformed Life," *Truth for Today* (August 1988): 14. [24]McGarvey, 371 (emphasis mine). [25]Harold Hazelip, *Discipleship,* The 20th Century Sermons Series (Abilene, Tex.: Biblical Research Press, 1977), 160.